Vol/సంపుటి: 1 | No./సంచిక: 352 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 22 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# చంద్రబాబుకు పవన్ వలంటీర్

## బీజేపీతో పొత్తు.. బాబుతో కాపురం

### సంస్కారం లేనోళ్లే వలంటీర్లను విమర్శిస్తున్నారు

### ప్రతి నేతన్నకి రూ.లక్షా ఇరువై వేల సాయం

### వెంకటగిరి సభలో సీఎం జగన్

2లో..



పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు క్యారెక్టర్, దత్తపుత్రుడి క్యారెక్టర్, ఆయన సొంతపుత్రుడి క్యారెక్టర్, అలాగే ఆయన బావమరిది క్యారెక్టర్ ఏంటో ప్రజలకు బాగా తెలుసన్నారు. వాలంటీర్లు అమ్మాయిలను లోబరుచుకున్నారా?.. లేక దత్తపుత్రుడు ఇదే కార్యక్రమం పెట్టుకుని అమ్మాయిలను లోబరుచుకున్నారా అంటూ ఘాటుగా స్పందించారు. అలాంటి క్యారెక్టర్ ఉన్న వ్యక్తి వాలంటీర్లను విమర్శిస్తారా అంటూ మండిపడ్డారు.

# అసాధారణంగా గుజరాత్ కోర్టుల పనితీరు

## ప్రత్యర్థుల వాదనలు వినాలన్న సుప్రీం..

## రాహుల్ పరువు నష్టం కేసులో కీలక పరిణామం


2లో..

# బండితోనే బలోపేతం

## రాష్ట్రంలో బీజేపీ పుంజుకోవడంలపై కిషన్‌రెడ్డి..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్,జూలై21(యదార్థ వాది): తెలంగాణ బీజేప అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రెడ్డిబాధ్యతలు స్వీకరించారు. కిషన్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బాధ్యతలు అప్ప గించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం మిగతా 2లో..



# బెంగాల్‌లోనూ మహిళను వివస్త్ర చేసి ఊరేగింపు

## టీఎంసీ పనేనని బీజేపీ విమర్శ



కోల్‌కతా జూలై 21 (యదార్థవాది) మణిపూర్‌లో ఇద్దరు కుకీ తెగ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపుతూనే ఉన్నది. ఇదే సందర్భంలో పశ్చిమ బెంగాల్‌లోనూ అలాంటి ఘటనే చోటుచేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో స్థానిక ఎన్నికలు జరుగుతుండగా బీజేపీకి చెందిన ఓ మహిళను వివస్త్రురాలు చేసి టీఎంసీ గూండాలు ఆమెను ఊరిలో ఊరేగించారని వార్తలు వస్తున్నాయి. జులై 8వ తేదీన టీఎంసీ గూండాలు ఈ హీనమైన పని చేశారని బీజేపీ ఆరోపణలు చేసింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం, హౌరా జిల్లాలో పంచ్లా ఏరియాలో సుమారు 40 మంది తృణమూల్ కాంగ్రెస్ గూండాలు పంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా ఈ దాడికి పాల్పడ్డారు. 'కర్రతో నా ఛాతి, తలపై దాడి చేశారు. పోలింగ్ కేంద్రం నుంచి బయటకు విసిరేశారు' అని ఆమె పేర్కొన్నారు. 'కొందరు నన్ను కొడుతూ ఉండగా అలీ షేక్, సుకమల్ పంజాలు నా చీర, లోదుస్తులను చించేయాలని హిమంత రాయ్ ప్రేరేపించాడు. ముందు వారు నాపై దాడి చేసి ఆ తర్వాత వివస్త్రను చేశారు. అందరి ముందు అసభ్యకరంగా బలవంతంగా నన్ను టచ్ చేశారు' అని ఆ బాధితురాలు ఫిర్యాదు చేశారు.

### మమతా బెనర్జీపై బీజేపీ దాడి

బెంగాల్ బీజేపీ కో ఇంచార్జ్ అమిత్ మాలవీయా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై మండిపడ్డారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే సీఎం పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను తాము ఖండిస్తున్నామని, కానీ, బెంగాల్ ఘటన కూడా దానికి ఏం తక్కువ కాదని బెంగాల్ బీజేపీ చీఫ్ సుకంత మజుందార్ పేర్కొన్నారు. ఉన్న తేడా మణిపూర్ ఘటనకు వీడియో ఉన్నదని, బెంగాల్ ఘటనకు వీడియో లేదని తెలిపారు.

# మణిపూర్‌పై ప్రధాని మౌనం ఎందుకు?

## మీకు బాధ ఉంటే పార్లమెంట్‌లో మాట్లాడండి.. ఖర్గే ట్వీట్



న్యూఢిల్లీ జూలై 21(యదార్థవాది) ప్రధాని మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విరుచుకు పడ్డారు. మణిపూర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు నిర్దయగా వ్యవహరిస్తున్నా యని మండిపడ్డారు. మణిపూర్ వీడియో నిజంగా ప్రధానికి ఆగ్రహం తెప్పించిందా అని వ్యంగ్యంగా విమర్శించారు. మీకు నిజంగా ఆగ్రహం వచ్చివుంటే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పట్ల అసమానత్వం చూపకుండా.. మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి ఉండేవారని ట్వీట్ చేశారు. ఈ ప్రకటన కేవలం ఒక ఘటనకు మాత్రమే పరిమితం కాకూడదని అన్నారు. 80 రోజుల పాటు మణిపూర్ మండిపోతున్నా.. రాష్ట్రంలో, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు పూర్తిగా నిస్సహాయంగా ,నిర్దయగా వ్యవహరిస్తున్నాయని ఖర్గే అన్నారు. గురువారం ఉదయం పార్లమెంట్ మిగతా 2లో..

# సీఎం మమతా ఇంట్లో తుపాకీతో వ్యక్తి

## అరెస్టు చేసిన పోలీసులు..

## మద్యం మత్తులో ఉన్నట్లు వెల్లడి



కోల్‌కతా జూలై 21(యదార్థవాది) పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నివాసంలోకి ఒక వ్యక్తి గన్‌తో చొరబడేందుకు ప్రయత్నించాడు. అలెర్ట్ అయిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మద్యం మత్తులో ఉన్న ఆ వ్యక్తి వద్ద తుపాకీ, కత్తితోపాటు కొన్ని ఏజెన్సీలకు చెందిన ఐడీ కార్డులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ మిగతా 2లో..



# అన్ని వ్యవస్థలను సన్నద్ధం చేయండి

## వర్షాలు, వరదలపై సీఎం కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్ జూలై21(యదార్థవాది)గత రెండు, మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భారీ వర్షాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అంశంతో పాటు పలు అంశాలపై సీఎం కేసీఆర్ చర్చించారు. ధాన్యం ఉత్పత్తి మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై చర్చిస్తున్నారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్,ఎంపీ దామోదర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. హైదరాబాద్ సహా తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. వరద నీటితో పలు ప్రాంతాలు జలాశయాల్లా మారిపోయాయి. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోందని మొదటి ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. జీహెచ్ఎంసీ మిగతా 2లో..

# వివేకా హత్యకు అవినాశ్‌రెడ్డి, భాస్కర్ రెడ్డిల కుట్ర

## సీబీఐ ఛార్జిషీట్‌లో వెల్లడి



హైదరాబాద్, జూలై21(యదార్థవాది): వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి పాత్రపై కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో సీబీఐ కీలక విషయాలు వెల్లడించింది. వివేకా హత్య కేసు చార్జిషీట్‌లో పలు అంశాలను ప్రస్తావించింది. కుట్ర, హత్య సాక్ష్యాల చెరిపివేతను సీబీఐ వివరించింది. ఫోటోలు, గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలను సీబీఐ కోర్టుకు సమర్పించింది. వివేకా హత్యకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి కుట్ర చేశారని తెలిపింది. వివేకానంద రెడ్డి హత్య కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ తెలిపింది. వివేక పీఏ కృష్ణారెడ్డి పై అనుమానాలు ఉన్నప్పటికీ తగిన ఆధారాలు లభించలేదని సీబీఐ వెల్లడించింది. సాక్ష్యాల చెరిపివేత సమయంలో వైఎస్ మనోహర్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రమేయంపై నిర్ధారణ కాలేదన్నారు. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలు సేకరిస్తున్నామని తెలిపింది. వైఫై రూటర్ల వివరాల కోసం అమెరికా అధికారులకు కోరామని సీబీఐ అధికారులు వెల్లడించారు. వివేకా లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక రావాల్సి ఉందన్నారు. పలు మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ నివేదికలు త్రివేండ్రం సీ డాక్ నుంచి అందాల్సి ఉందని తెలిపారు. గత నెల 30న సీబీఐ సమర్పించిన చార్జిషీట్‌ను ఇటీవల విచారణకు కోర్టు స్వీకరించింది.వివేకా కేసులో 145 పేజీల చార్జిషీట్ కోర్టుకు సీబీఐ సమర్పించింది. ఎమ్మెల్సీ టికెట్‌ను దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డికి ఇవ్వక పోవడంతో వివేకాను ఓడించారు. దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, అవినాష్ కి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. అప్పటి నుంచే వివేకాకు అవినాష్, అతని మిగతా 2లో..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యం లో జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**నిజామాబాద్, జులై 21 (యదార్థవాది)** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు మరింత అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చేపట్టాల్సిన తక్షణ చర్యల విషయమై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో నీటి పారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎడ తెరపిలేని వర్షాల వల్ల ఇప్పటివరకు ఎన్ని చెరువులలో వర్షపు జలాలు వచ్చి చేరాయి, ఎన్ని చెరువులు పూర్తి స్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయి, వాగులు, కాల్వల పరిస్థితి ఏమిటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెండోరా మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద ప్రవాహం, రిజర్వాయర్ నీటి మట్టం గురించి ఆరా తీశారు. వర్షాలతో పంటలకు ఏమైనా నష్టం వాటిల్లిందా అని అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం, ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అయితే మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా, అప్రమత్తతో కూడిన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు హితవు పలికారు. ముఖ్యంగా చెరువులకు గండ్లు పడకుండా నీటి నిల్వలను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, చేపల వేటకు ప్రజలెవరూ వెళ్లకుండా చూడాలన్నారు. అలాగే యువత, పిల్లలు ఈత సరదా కోసం చెరువులు, కాల్వలలోకి దిగకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలు ఎవరు కూడా విద్యుత్ వైర్లను తాకకూడదని, కరెంటు స్తంభాల వద్దకు వెళ్ళవద్దని కలెక్టర్ హితవు పలికారు. భారీ వర్షాల తాకిడితో ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే తక్షణమే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 - 220183 కు సమాచారం అందించాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ వంతు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, నీటి పారుదల శాఖ ఎస్.ఈలు బద్రీనారాయణ, శ్రీనివాస్, డీ.ఈ ప్రవీణ్, సీపీఓ బాబురావు, వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, డీపీఓ జయసుధ, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథచారి, పంచాయతీ రాజ్ ఈ.ఈలు భావన్నా, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు నిజామాబాద్, జూలై 20: జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయంలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఆర్.మధుసూదన్ రావు తెలిపారు. వర్షాల వల్ల ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 221403కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా సమాచారం తెలుపవచ్చని అన్నారు.

## కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసన కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**ఎరగట్ల, జులై 21 (యదార్థవాది):** మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను,భారతీయ జనతా పార్టీ ఎరగట్ల మండల శాఖ అద్వర్యంలో దహనం చేయడం జరిగింది.నిన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,దుబ్బాక ఎం ఎల్ ఏ రఘు నందన్ని అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది.బాట సింగారం లో డబుల్ బెడ్ రూమ్‌లు చూడడానికి వెళదాం అంటే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమి నొప్పి,తెలంగాణలో ఎన్ని లక్షల ఇండ్లు కట్టారు,ఎన్ని ఇండ్లు పేదలకు పంచారు. కట్టిన ఇండ్లు నాణ్యత లోపం తో కట్టారు,గృహ ప్రవేశం చేయకుండానే వర్షం నీళ్లు,స్లాబ్ ల నుండి కారుతున్నాయి.ఇవన్నీ బాగోతాలు బయట పడతాయి అనే భయం తో కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది.ఒకవేళ మీరు నాణ్యత తో కడితే చూయించడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి.రాబోవు రోజుల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు,ఏలేటి,నారాయణ రెడ్డి, ఎంపీటీసీ, బొల్లి, శంకర్,మండల ప్రధాన కార్యదర్శి, బద్దం,సురేష్ రెడ్డి, మనోజ్, గంగ రాజేశ్వర్,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్,రాజు,అనిల్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో.. దేశం తగల బడుతోంది

### మణిపూర్ లో మారణహోమానికి కారణం బీజేపీ



**ఆర్మూర్, జులై 21 (యదార్థవాది) :** మణిపూర్ రాష్ట్రంలో జరిగిన గిరిజన మహిళలపై దాడులకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడీ, ముఖ్య మంత్రి భీరేన్ సింగ్ రాజీనామా చేయాలి. సీపీఐ ఎమ్ ఎల్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో మోర్తాడ్ లో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం సురేష్ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు డిమాండ్ డివిజన్ నాయకులు, కిషన్, అశోక్,లు మాట్లాడుతూ మోడీ బేటి బచావో బేటి పడావో అంటే ఇదేనా అని వారు ప్రశ్నించారు.వీరికి ఏమాత్రం అధికారంలో ఉండే అర్హత లేదు. వీరు వెంటనే రాజీనామా చేయాలి. మణిపూర్ గిరిజనులకు, మహిళలకు మద్దతుగా ప్రజలు కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా సబ్ డివిజాన్ నాయకులు, సతేక్క, జెమున, దశరత్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలంక.. ముల్లకలంకల మధ్య..

### ముందస్తు బోట్లు ఏర్పాటు



**కోరుకొండ, జులై 21 (యదార్థవాది):** గోదావరి నదిలో వరద ప్రవాహంతో బొబ్బిలంక ముల్లకలంక గ్రామాల మధ్య రోడ్డు మార్గం నీట మునగడంతో ఇరుగ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.దీనిని దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గ్రామస్తుల శ్రేయస్సును, భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వారితో చర్చించి ముందస్తుగా స్థానిక ప్రజలు గోదావరి నదిపై రాకపోకల కోసం ప్రభుత్వం సహకారంతో మర బోట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలంక చౌదరి మాట్లాడుతూ బొబ్బిలంక, ముల్లకలంక గ్రామాల మధ్య బ్రిడ్జి పనులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో జరుగుతున్నాయని వాటి నిర్మాణ పనులు పూర్తి అయితే వరద ఉధృతి సమయంలో కూడా గ్రామస్తుల రాకపోకలకు ఏటువంటి అంతరాయం లేకుండా ఇరు గ్రామాల మధ్య ప్రయాణం సాఫీగా సాగుతుందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ముందస్తుగానే మర బోటులను ఏర్పాటు చేసి ఇరు గ్రామాల మధ్య రాకపోకలు కొనసాగించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## జనసేన పిఠాపురం ఇంచార్జ్ గా తంగెల్ల



**కోరుకొండ, జూలై 21 (యదార్థవాది):** జనసేన పార్టీ స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు నిస్వార్థంగా పని చేస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్య అనుచరులలో ఒకరుగా ఇటీవలే పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ గా బాధ్యతలు అందుకున్న టీ టైం అధినేత తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్‌ని గురువారం రాజమండ్రిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ దంపతులు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# కుల సంఘం భవనాలకు నిధులు



ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేసిన మంత్రి

**వేల్పూర్, జులై 21 (యదార్థవాది):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గము వేల్పూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని కుల సంఘాల భవనాలకు,హెల్త్ సబ్ సెంటర్,కళ్యాణ మండపాల నిర్మాణం కోసం సుమారు కోటి 50 లక్షల విలువగల ప్రొసీడింగ్స్ కాపీలు శుక్రవారం సంబంధిత సంఘాల నాయకులకు అందజేశారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో రాజరాజేశ్వర స్వామి గుడి కళ్యాణ మండపం,వేంపల్లి మున్నూరు కాపు సంఘం కుస్టపూర్ సంఘం వాడ,వేంపల్లి మున్నూరు కాపుజక్క సంఘం వాడ,వేంపల్లి మున్నూరు కాపు తెల్ల సంఘం వాడ,వేంపల్లి నాయకపోడ్ సంఘం,వేంపల్లి మున్నూరుకాపు నార్ల సంఘం, నల్లూరు గంగపుత్ర సంఘం,ముప్కాల్ మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం,మున్నూరు కాపు సంఘం అదనపు గదులనిర్మాణం, నాగంపేట్ గురడి రెడ్డి సంఘం,నాగంపెట్ గురడి రెడ్డి సంఘం అదనపు గదుల నిర్మాణం, ఏర్గట్ల మండలం మండల కేంద్రంలో నేరెళ్ళ గురడి సంఘం,జక్కని ముదిరాజ్ సంఘం, జుంగుల ముదిరాజ్ సంఘం, తడ్పాకల్ గ్రామంలో మాదిగ సంఘం,మున్నూరు కాపు సంఘం,కుమ్మరి సంఘం, తొర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి టెంపుల్ వెనుకాల డ్రైన్ నిర్మాణం కోసం, భీంగల్ మండలం మున్సిపల్ కేంద్రంలో గ్రంధాలయం వద్ద కల్వర్టు నిర్మాణం,బోయి గల్లి బెస్త సంఘం కమ్యూనిటీ హాల్,పల్లికొండ గ్రామంలో సి.సి రోడ్డు. వేల్పూర్ మండలం వేల్పూర్ మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం కోసం 20 లక్షల ప్రొసీడింగ్, పచ్చలనడుకుడ గ్రామానికి చింతలూరు చెక్ డ్యాం నుండి పెద్దచెరువు వరకు గల ఫీడర్ ఛానల్ రిపేర్ కోసం 36 లక్షలు వ్యయం,జీవన జ్యోతి మహిళ సంఘం అదనపు గది నిర్మాణం,సాహెబ్ పేట్ గ్రామంలో మత్స్య సహకార సంఘం.

# మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు



**వేల్పూర్, జులై 21 (యదార్థవాది):** కేసిఆర్ జనరంజక పాలన,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ,కాంగ్రెస్ ల నుంచి పలువురు యూత్ సభ్యులు సుమారు 100 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో యాల్ల మహిపాల్ అధ్వర్యంలో కాంగ్రెస్ నుండి శేఖర్, మహేష్, వంశీ పలువురు యువకులు,బీజేపీ నుండి విష్ణు, పవన్, శ్రీకాంత్ పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పడిగల్ సర్పంచ్ రాజ్ కుమార్,ఎంపిటిసి శ్యామ్ రావు,పిఏసిఎస్ చైర్మన్ హన్మంతు పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు జాయినింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మెండోర మండలం సావెల్ గ్రామం నుంచి ఎంపిటిసి రాజేశ్వర్ అధ్వర్యంలో ఎస్టీ సంఘం లీడర్ సంతకాల తిరుపతి, ఢీ3 యూత్ సభ్యులు,పెర్ఫెక్ట్ యూత్ సభ్యులు,ఆర్ ఆర్ యూత్ సభ్యులు సుమారు 60 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ జనరంజక పాలన,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి కేసిఆర్ కు తనకు మద్దతుగా నిలవాలని నిర్ణయించుకొని భారత రాష్ట్ర సమితిలో చేరిన వివిధ పార్టీల వారికి,యువతకు పార్టీలోకి సాదర స్వాగతం పలుకుతున్న అని అన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో బీజేపీ నిరసన



**మోర్తాడ్, జులై 21 (యదార్థవాది):** రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, శాసనసభ్యులు రఘునందన్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం మోర్తాడ్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్, మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ బెడ్రూంలో విషయంలో ప్రశ్నించినందుకు రాష్ట్ర ప్రభుత్వం బిజెపి నాయకులను అక్రమ అరెస్టుల పేరుతో నిర్బంధిస్తుంది. దేశంలో నరేంద్ర మోడీ దాదాపు నాలుగు కోట్ల ఇళ్ల నిర్మాణాలను చేపట్టి వాటిని పేద ప్రజలకు ఇవ్వడం జరిగింది. తెలంగాణలో మాత్రం ఇప్పటికీ పేదలకు ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం నిర్మించిన డబుల్ బెడ్రూంలో శిథిలావస్థకు చేరుకున్నా కాని పట్టించుకునే వారు కరువయ్యారు, అడుగడుగునా నకిలీ కట్టడాలకు బిఆర్ఎస్ మంత్రులు పరిమితమయ్యారు.వెంటనే అక్రమ అరెస్టులకు మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్పడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్,ఓ బీసీ అసెంబ్లీ కన్వీనర్ గంధం చిన్నయ్య జిల్లా ఉపాధ్యక్షులు బోగ దేవేందర్, మండల ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్,ఎస్సి మోర్చ అధ్యక్షులు కోరం ప్రకాష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఏలేటి సాయన్న, గంధం రాజేందర్,శివారెడ్డి రాజేశ్వేర్, బోబిడే గంగ మోహన్,కుంట చిన్న రాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బోనాలకు ఏర్పాట్లు

### ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 21 (యదార్థవాది):** ఉప్పల్ లో బోనాల పండుగను పురస్కరించుకొని శ్రీ పోచమ్మ మహంకాళి అమ్మ ఆలయాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులతో కలిసి శుక్రవారం రజిత పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఏర్పాటు చేయాల్సిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పల్ లో అన్ని అమ్మవారి ఆలయాలలోభక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా దేవాలయాల ప్రాంగణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్ని ఆలయాల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డి.ఈ.నిఖిల్ రెడ్డి డి.ఈ.చందన దుబ్బ నర్సింహా రెడ్డి పోగుల దయాకర్ రెడ్డి బిక్కుమల అంజయ్య గుప్తా బోరంపేట కృష్ణ ముదిరాజ్ పోగుల ఎల్ల రెడ్డి బాకారం లక్ష్మణ్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్,లింగంపల్లి రామకృష్ణ సోమ్ జంగయ్య సల్ల ప్రభాకర్ రెడ్డి గూడ భాస్కర్ పండ్ల బాలయ్య మంద మురళీకృష్ణ రెడ్డి వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు సతీష్ గౌడ్ నంగి శ్రీనివాస్ పాలడుగు లక్ష్మణ్, మహంకాళి రాజు బాకారం అరుణ్, జీవన్ తోకట రాజు రాఘవేందర్ హనుమంత్ పీటర్, ప్రేమ్ సుమన్ రెడ్డి, కావలి రామ్ ముదిరాజ్ రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పంపిణి చేసిన మాజీ కార్పొరేటర్



**రామంతపూర్, జూలై 21 (యదార్థవాది):** రామంతపూర్ డివిజన్ కు చెందిన ఇరువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహాయ సహకారంతో మంజూరైన చెక్కులను రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడిని ఆదుకుంటూ అండగా ఉంటుందని సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు
ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు:
8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com